
ANNAMACHARYA UNIVERSITY


(ESTD UNDER AP PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) ACT, 2016)
(UNIVERSITY LISTED IN UGC AS PER THE SECTION 2(f) OF THE UGC ACT, 1956)
RAJAMPET, Annamayya District, AP-516126, INDIA

REPORT

Date	:	**29-08-2026**
Name of the event	:	**My Bharath Khelo India Samvad**
Venue	:	**Annamacharya University Main Building Open Quadrangle**
Event Coordinator	:	**Dr. K.Janardhan**
Name of the Jury	:	
Total Number of Participants	:	**162**







పీఎం ప్రసంగం వీక్షణ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఖేలో ఇండియా సంవాద్ - ఖేల్ కీ బాత్ పీఎంకే సాత్ కార్యక్రమాన్ని గురవారం స్థానిక అన్నమాచార్య కళాశాలలో తెరపై ప్రదర్శించారు. ప్రధాన మంత్రి మోదీ ప్రసంగాన్ని వీసీ సాయిబాబా రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



The government-organized Khelo India Samvad Khel Ki Baat PMK Saath program was screened at the local Annamacharya College on Thursday. Prime Minister Modi's speech was watched by VC Saibaba Reddy, faculty, staff and students. College staff and teachers participated in the program.

వార్త
28 Aug 2026 - Page 2

అన్నమాచార్య యూనివర్సిటీలో ఖేల్ కీ బాత్, పీఎం కే సాత్

రాజంపేట, ఆగస్టు 27 ప్రభాతవార్త

క్రీడా స్ఫూర్తి, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని యువతలో పెంపొందించడంతో పాటు, క్రీడా రంగంపై విద్యార్థుల అభిప్రాయాలు, ఆలోచనలు మరియు ఆకాంక్షలను వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేలో ఇండియా సంవాద్, ఖేల్ కీ బాత్, పీఎం కే సాత్ కార్యక్రమాన్ని రాజంపేటలోని అన్నమాచార్య యూనివర్సిటీలో గురువారం ఘనంగా నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 29న నిర్వహించనున్న కార్యక్రమాలకు ముందుగా దేశవ్యాప్తంగా రాష్ట్రాలవారిగా ఎంపిక చేసిన కళాశాలల్లో ఆగస్టు 27న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి సందేశాన్ని విద్యార్థులు వీక్షించే అవకాశం కల్పించడంతో పాటు, క్రీడాకారులతో ముఖాముఖి, స్థానిక ప్రతినిధుల ప్రసంగం, యువతతో 'యువ సంవాద్' నిర్వహించడం ద్వారా క్రీడా రంగం తదితర అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు. 2036 ఒలంపిక్స్ కోసం అథ్లెటిక్‌ను ఇప్పటి నుంచే సిద్ధం చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. 5 నుంచి 15 సంవత్సరాల వయస్సు కల్గిన క్రీడాకారులను గుర్తించేందుకు టాలెంట్ హంట్ ను ప్రారంభించాలన్నారు.



ప్రధాని మోడీ ప్రసంగాన్ని వింటున్న విద్యార్థులు, అధ్యాపకులు

ఒలంపిక్స్ లో ఉన్న సగానికిపైగా క్రీడలలో భారతీయులు పాల్గొనటలేదని, అందుకే మెడల్స్ ఎక్కువగా గెలవలేకపోతున్నామని ఖేల్ కీ బాత్ పీఎంకే సాత్ ప్రోగ్రామ్ లో వ్యాఖ్యానించారు. పతకాలు పెరగాలంటే క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలని సూచించారు. ఖేల్ కీ బాత్ పీఎంకే సాత్ ప్రోగ్రామ్ అన్నమాచార్య యూనివర్సిటీని కేటగిరి ఏ క్రింద సెలక్టయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాల్ బ్యాడ్మింటన్ కోచ్ సిఎస్ బాబా పక్కర్దీన్, టెక్నికల్ సపోర్ట్ ఇంజనీర్, ఎస్ మధుసూదన్ రావు, గురుశేఖర్, లక్ష్మీనారాయణ, వై భారత్ బృందానికి చెందిన వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె జనార్దన్, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్లు, డిపార్టుమెంటల్ కో ఆర్డినేటర్లు,అధ్యాపకులు పాల్గొన్నారు.